


మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచనాలు సృష్టిస్తున్న
మన దునియా
మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పింస్తోంది.
రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335 నంబర్లకు
వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.



సంపుటి: 04 సంచిక: 39 గురువారం, అక్టోబర్ 15, 2026 వెల: రూ.4.00


# ఈ కల్తీలు రాజ్యంలో ఆ వంట నూనె అయితే బెటర్

02

## నిద్రమత్తులో ఫుడ్ ఇన్స్పెక్టర్

**నిజామాబాద్ ప్రతినిధి: మన దునియా**

కల్తీలు రాజ్యం ఏలుతున్న ప్రస్తుత తరుణంలో ఏం తినాలన్నా, కొనాలన్నా ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. పాలు తాగుదామంటే కల్తీ, నీళ్ల తాగదామన్నా కల్తీ... ఆఖరికి తినే ఆహారం కూడా కల్తీ మయం అవుతోంది. ఈ నేపథ్యంలో రోజూ తినే ఆహారం తయారీకి వినియోగించే నూనెలు కూడా కల్తీ మయం అవుతున్నాయి.. కానీ వంట చేయాలంటే నూనె ముఖ్యంగా ఉండాల్సిందే కదా... వంట నూనె ఉండటం వల్ల ఆహారానికి రుచి వస్తుంది. అలా అని అధిక మొత్తంలో నూనెను వినియోగిస్తే అనర్థాలు తప్పవంటున్నారు ఆరోగ్యనిపుణులు. మార్కెట్‌లో వివిధ కంపెనీల నూనెలు కోకొల్లలుగా అందుబాటులో ఉన్నాయి. అందులో ఆలివ్ ఆయిల్ అని, సన్‌ఫ్లవర్ ఆయిల్ అని, ఇలా ఎన్నో రకాల నూనెలు ఉన్నాయి.. వీటిలో ఏది తీసుకోవాలి..ఏది తీసుకోకూడదో తెలియని అయోమయ పరిస్థతి వినియోగదారులది. మరి మన ఆరోగ్యానికి మేలు చేసే నూనెలు ఎంటి? ఎంత మోతాదులో వాటిని తెలుసుకోవాలి?




# నేడు విజయవాడకు రాష్ట్రపతి ముర్మ

**మన దునియా,న్యూఢిల్లీ:అక్టోబర్ 14**

రాష్ట్రపతి ద్రౌపది ముర్మ బుధవారం విజయవాడకు రానున్నారు. బుధ, గురువారాల్లో ఆమె విజయవాడలో పర్యటించనున్నట్లు రాష్ట్రపతి కార్యాలయం తెలిపింది. మధ్యాహ్నం 1.00 గంట నుంచి అన్ని రకాల వాహనాల రాకపోకలను పూర్తిగా నిలుపుదల చేస్తున్నారు. మధ్యాహ్నం నుంచి ఎలాంటి ప్రొటోకాల్ దర్శనాలు ఉండవని దేవదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ రామచంద్రమోహన్ ప్రకటించారు. ఉదయం 6.00 నుంచి 8. 00 గంటల వరకు ఉండే ప్రొటోకాల్ దర్శనాలను మరో గంటపాటు పొడిగించి, రాత్రి 7.45 గంటల నుంచి కేటాయించిన స్లాట్‌ను పూర్తిగా రద్దు చేసినట్లు తెలిపారు. అలాగే, గురువారం విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సారస్ మేళాలో రాష్ట్రపతి పాల్గొననున్నారు.



# మన దునియా కల్తీ నూనె వరుస కథనాలకు స్పందన!

- బోధన్‌లో కల్తీ నూనె తయారీ కేంద్రంపై చీతా ఫోర్స్ దాడి

పశువుల ఎముకలతో నూనె తయారీ కలకలం..

900 లీటర్ల నూనె గుర్తింపు

- ముగ్గురు అదుపులోకి



**మన దునియా,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:అక్టోబర్ 14**

బోధన్: మన దునియా కల్తీ నూనె వ్యవహారంపై వరుస కథనాలకు స్పందనగా అధికారులు చర్యలు చేపట్టారా? బోధన్ పట్టణంలోని గాంధీనగర్‌లో పశువుల కొవ్వు, ఎముకలు, కొమ్ములతో నూనె తయారు చేస్తున్నారన్న సమాచారంతో చీతా ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. నిజామాబాద్ సీపీకి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నిర్వహించిన ఈ దాడిలో సుమారు 900 లీటర్ల నూనెను గుర్తించినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి షఫీఉద్దీన్, మహ్మద్ సోఫీ ఉద్దీన్, అబ్దుల్ అన్వర్‌లను అదుపులోకి తీసుకుని బోధన్ పట్టణ పోలీసులకు అప్పగించారు.

వివరాలు 2లో


మన దునియా
సంపుటి: 04 సంచిక: 36 సోమవారం అక్టోబర్ 12, 2026 వెల: రూ.4.00
కల్తీ నూనెల విక్రయాల దందా
ఇష్టారాజ్యమైంది
నిజామాబాద్ జిల్లా జిల్లాలో కొందరు నూనె వ్యాపారుల ఆగడాలు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా మారింది.
నిజామాబాద్ జిల్లా : కల్తీ నూనెల విక్రయాల దందా
మెనూలో వంట నూనె వివరాలు ఉండాల్సిందే!
మీరేమంటారు?


మన దునియా
సంపుటి: 04 సంచిక: 37 మంగళవారం, అక్టోబర్ 13, 2026 వెల: రూ.4.00
కల్తీ నూనె దందా!
ఇరాన్-అమెరికా యుద్ధం సాకుతో ధరల పెంపు?
దీపం నూనె పేరుతో లూజ్ విక్రయాలు
వ్యాపారుల ఇష్టారాజ్యం... అధికారుల తనిఖీలు ఎక్కడ?
ఫుడ్ ఇన్స్పెక్టర్‌కు ఫోన్ చేసినా స్పందన కరువు!


పాపం పుణ్యం చెప్పుకోవడానికి
మిగిలింది
- కల్తీ లేని వస్తువు వెతికినా దొరకని పరిస్థితి వచ్చేసింది
-కల్తీ లేకుండా బతకడమే కష్టమయ్యే కాలం దాపురించింది
కల్తీ నూనెతో ప్రజలు భయాందోళన గురవుతున్నారు
తనిఖీలు కరువు ఫుడ్ ఇన్స్పెక్టర్ ఎక్కడ?
ఫుడ్ ఇన్స్పెక్టర్ పై పలు ఆరోపణలు మౌనం ఎందుకు?
నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 15, 2026

మొదటిపేజీ తరువాయి

# ఈ కల్తీలు రాజ్యంలో.. ఆ వంట నూనె అయితే బెటర్..



ఒకప్పుడు మిల్లుల్లో గానుగాడిన నూనెలను కొనుగోలు చేసి వాటిని వంటల్లో వినియోగించేవారము. అవి వాసనతో కూడుకుని ఆరోగ్యానికి మంచి చేసేవి..కానీ ప్రస్తుతం ఆ వెసులు బాటు ఉన్నా...అవి చాలా ఖరీదుగా ఉంటున్నాయి..అందుకే తక్కువ ధరకు లభించే నూనెలను ప్రజలు కొనుగోలు చేస్తున్నారు...వాటినే వినియోగిస్తున్నారు. సిఫార్సు చేసిన విధంగా నూనెలను ఆహారంలో భాగం చేసుకోండి. ఇక మరీ ముఖ్యంగా సోయాబీన్,ఆవాలు, వేరుశనగ, వంటి పప్పు నూనెలను, రైస్‌బ్రాన్, ఆలివ్, కొబ్బరి , మొక్కజొన్న , కుసుమ, పొద్దుతిరుగుడు నూనెలను ఆహార తయారీకి వినియోగించడండి. ప్యాకెట్ నూనెలను కాకుండా ఈ మధ్యకాలంలో గానుగ నూనెలు అందుబాటులోకి వస్తున్నాయి..వీటిని ఆన్‌లైన్‌లలోనూ విక్రయిస్తున్నారు. కాకపోతే ఇవి కాస్త ఖరీదుతో కూడుకున్నావి..కానీ అమూల్యమైన ఆరోగ్యం కోసం తప్పదుకద..కాస్త ఖర్చు పెట్టాల్సిందే...ఇక మరీ ముఖ్యంగా ఇంట్లో తయారు చేసిన వంటలను ఎక్కువగా తీసుకోవడమే ఆరోగ్యానికి మంచిది. బయటి ఫుడ్స్‌ను వీలైనంతగా తగ్గిస్తేనే ఆరోగ్యానికి మేలు. పెద్దలే కాదు పిల్లలను వీటికి దూరంగా ఉంచండి.

మొదటిపేజీ తరువాయి

# మన దునియా కల్తీ నూనె వరుస కథనాలకు స్పందన!

**మన దునియా,ఉమ్మడి నిజామాబాద్ జిల్లా:అక్టోబర్ 14**

బోధన్: మన దునియా కల్తీ నూనె వ్యవహారంపై వరుస కథనాలకు స్పందనగా అధికారులు చర్యలు చేపట్టారా? బోధన్ పట్టణంలోని గాంధీనగర్‌లో పశువుల కొవ్వు, ఎముకలు, కొమ్ములతో నూనె తయారు చేస్తున్నారన్న సమాచారంతో చీతా ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది.నిజామాబాద్ సీపీకి అందిన విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం నిర్వహించిన ఈ దాడిలో సుమారు 900 లీటర్ల నూనెను గుర్తించినట్లు సమాచారం. ఈ వ్యవహారానికి సంబంధించి షఫీఉద్దీన్, మహ్మద్ సోఫీ ఉద్దీన్, అబ్దుల్ అన్వర్‌లను అదుపులోకి తీసుకుని బోధన్ పట్టణ పోలీసులకు అప్పగించారు.

## కథనాలతో కదిలిన యంత్రాంగం?

కల్తీ నూనె తయారీ, విక్రయాలపై ప్రజల్లో నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో ఈ దాడి ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే మన దునియా వరుస కథనాలే ఈ దాడికి కారణమని నిర్ధారించే అధికారిక సమాచారం అందుబాటులో లేదు. నూనె తయారీ కేంద్రంపై పోలీసులు చేపట్టిన చర్యలు మాత్రం ఈ వ్యవహారంపై మరింత విచారణ అవసరాన్ని స్పష్టం చేస్తున్నాయి.

## నూనె ఎక్కడికి సరఫరా అవుతోంది?

గుర్తించిన 900 లీటర్ల నూనెను ఎక్కడికి తరలిస్తున్నారు? దానిని ఏ అవసరాలకు వినియోగిస్తున్నారు? తయారీ కేంద్రానికి అనుమతులు ఉన్నాయా? నూనెను ప్రయోగశాలలో పరీక్షించారా? అనే అంశాలపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సి ఉంది.

## పూర్తిస్థాయి విచారణ జరగాలి!

కల్తీ నూనె వ్యవహారంలో అసలు వాస్తవాలను వెలికితీసి, నిబంధనల ఉల్లంఘన జరిగితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ దాడిలో చీతా ఫోర్స్ ఎస్సై శ్రీనివాస్, బోధన్ ఎస్సై రాము, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. మన దునియా వరుస కథనాల నేపథ్యంలో కల్తీ నూనె వ్యవహారంపై మరింత లోతైన విచారణ జరగాల్సిన అవసరం ఉంది. 900 లీటర్ల నూనె వెనుక ఉన్న అసలు గుట్టు ఏమిటన్నది అధికారుల విచారణలో తేలాల్సి ఉంది.

# బ్యాంక్ అధికారులతో సమావేశం

## సూర్యాపేట డివిజన్ డీఎస్పీ ప్రసన్న కుమార్

- బ్యాంకులు, ఏటీఎంల వద్ద భద్రతను కట్టుదిట్టం చేయాలి.
- నైట్ పెట్రోలింగ్‌లో ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద నిరంతర తనిఖీలు.
- బ్యాంకు అధికారులతో సమావేశంలో డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచనలు

**సూర్యాపేట: టౌన్ అక్టోబర్ 14**

**మన దునియా,**

బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు సహా ఆర్థిక లావాదేవీలు నిర్వహించే ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద భద్రతను మరింత బలోపేతం చేయాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ బ్యాంకు అధికారులకు సూచించారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్ నందు పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించి, బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై పలు సూచనలు చేశారు. ప్రజలు తమ కష్టార్జిత సొమ్మును భద్రపరుచుకునే బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల వద్ద పటిష్టమైన భద్రత కల్పించడం ఎంతో ముఖ్యమని డీఎస్పీ పేర్కొన్నారు. ఖాతాదారుల నగదు, ఆస్తుల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ బ్యాంకు అధికారులు అవసరమైన అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ నేరగాళ్లు ఏటీఎం కేంద్రాల్లో, బ్యాంక్ ల్లో చోరీలకు పాల్పడుతున్నారని తెలిపారు. ప్రత్యేక పరికరాలతో కూడిన కిట్లను చిన్న సూట్‌కేసుల్లో తీసుకువచ్చి, సాధారణ వ్యక్తులుగా ఏటీఎం కేంద్రాల్లోకి, బ్యాంక్ లోకి ప్రవేశించి, అతి తక్కువ సమయంలో ఏటీఎంలను ధ్వంసం చేసి నగదును అపహరిస్తున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. ఇలాంటి నేరాలను అరికట్టేందుకు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో నాణ్యమైన సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి, అవి నిరంతరం పనిచేసేలా చూసుకోవాలని తెలిపారు. అనుమానాస్పద కదలికలు గుర్తించినప్పుడు వెంటనే అప్రమత్తం చేసేలా అలారం వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని, భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బ్యాంకుల్లోకి అపరిచితులు లేదా అనుమానాస్పద వ్యక్తులు ప్రవేశించినప్పుడు, ఆయుధాలతో ఎవరైనా వచ్చినప్పుడు తక్షణమే పోలీసులకు సమాచారం అందేలా సమర్థవంతమైన సమాచార వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. బ్యాంకుల వద్ద అనుమానాస్పద శబ్దాలు, కదలికలు లేదా ఇతర అసాధారణ పరిస్థితులు గుర్తించిన వెంటనే బ్యాంకు అధికారులకు, స్థానిక పోలీసులకు సమాచారం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. లినైట్ పెట్రోలింగ్‌లో ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ వద్ద తనిఖీలు..లి పోలీసు శాఖ రాత్రి గస్తీలో అప్రమత్తంగా విధులు నిర్వహిస్తోందని డీఎస్పీ ప్రసన్నకుమార్ తెలిపారు. నైట్ పెట్రోలింగ్‌లో భాగంగా బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలు తదితర ప్రతి ఫైనాన్షియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ వద్ద భద్రతా పరిస్థితులను పర్యవేక్షిస్తూ, క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయా సంస్థల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తూ, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు నిరంతరం నిఘా ఉంచుతారని తెలిపారు. బ్యాంకు అధికారులు కూడా పోలీసు శాఖతో సమన్వయం చేసుకుంటూ భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసుకోవాలని సూచించారు. రాత్రివేళ బ్యాంకుల వద్ద అవసరమైన భద్రతా సిబ్బంది అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, సెక్యూరిటీ సిబ్బందికి బ్యాంకు అధికారుల ఫోన్ నంబర్లతో పాటు స్థానిక పోలీసుల సంప్రదింపు నంబర్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. సీసీ కెమెరాలు, అలారం వ్యవస్థలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో ఎప్పటికప్పుడు తనిఖీ చేసుకోవాలని సూచించారు.లినగదు రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు..లి బ్యాంకుల నుంచి ఏటీఎం కేంద్రాలకు, ఇతర బ్యాంకులకు నగదును తరలించే సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని డీఎస్పీ సూచించారు. నగదు రవాణాకు ముందు బ్యాంకు పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులు ఉన్నారేమో గమనించాలని, నగదు తరలింపు సమయంలో భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు. బ్యాంకు అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, స్థానిక పోలీసులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ అనుమానాస్పద వ్యక్తులు, కదలికలపై నిఘా ఉంచాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద పరిస్థితి ఎదురైతే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.లిసైబర్ నేరాలపై ఖాతాదారులకు అవగాహన కల్పించాలి..లి సైబర్ నేరాల నివారణకు బ్యాంకు అధికారులు ఖాతాదారులకు అవగాహన కల్పించాలని సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్ సూచించారు. అత్యాశ, అవగాహన లోపంతో ప్రజలు సైబర్ మోసాలకు గురవుతున్నారని తెలిపారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, ఓటీపీలు, బ్యాంకు ఖాతా, ఏటీఎం కార్డు వివరాలు, పిన్ నంబర్లు అపరిచితులకు వెల్లడించవద్దని సూచించారు.బ్యాంకుల్లో అవగాహన పోస్టర్లు ఏర్పాటు చేసి, ఖాతాదారులకు తరచూ సూచనలు ఇవ్వాలని కోరారు. సైబర్ మోసానికి గురైన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేసి, సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో సూర్యాపేట పట్టణ ఇన్‌స్పెక్టర్ వెంకటయ్య, ఎస్ఐ లు కనకరత్నం, రహిముద్దిన్, పట్టణంలోని వివిధ బ్యాంకుల అధికారులు, సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో భాగస్వాములు కండి...

- అర్హులందరికీ ఓటు హక్కు.. - 15, 16 తేదీల్లో ప్రత్యేక శిబిరాలు

- కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట,టౌన్ అక్టోబర్ 14: మన దునియా,**



సూర్యాపేట జిల్లాలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యంగా ఈ నెల 15, 16 తేదీల్లో జిల్లావ్యాప్తంగా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు.భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గురు, శుక్రవారాల్లో నిర్వహించే ఈ శిబిరాలను అర్హులైన పౌరులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇటీవల ప్రకటించిన ముసాయిదా ఓటర్ల జాబితాలో పేర్లు లేనివారు, 18 ఏళ్లు నిండిన యువత కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

## ఫారం-6తో నమోదు

కొత్తగా ఓటరుగా నమోదు చేసుకోవాలనుకునేవారు ఫారం-6 నింపి, వయస్సు, నివాస ధ్రువీకరణ పత్రాలతో పాటు అవసరమైన ఇతర పత్రాలను సమర్పించి దరఖాస్తు చేసుకోవాలి. పోలింగ్ కేంద్రాల్లో అధికారులు అందుబాటులో ప్రత్యేక శిబిరాల సందర్భంగా సంబంధిత బూత్ స్థాయి అధికారులు (బీఎల్‌ఓలు), గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్‌ఏలు) పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారు. ప్రజలకు అవసరమైన మార్గదర్శకత్వం అందిస్తారు. జిల్లాలోని ఎన్నికల నోడల్ అధికారులు, ఆర్డీఓలు, తహసీల్దార్లు తమ పరిధిలో శిబిరాలు సజావుగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. అర్హులైన యువత, పౌరులందరూ తమ సమీప పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి ఓటరుగా నమోదు చేసుకోవాలని, ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# ములకలపల్లి శివాలయంలో వైభవంగా దేవీ శరన్నవరాత్రులు..

## అమ్మవారికి ఘనంగా పట్టువస్త్రాల సమర్పణ

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా /ములకలపల్లి /అక్టోబర్ 14 మన దునియా,**

ములకలపల్లి శివాలయం ప్రాంగణంలో దసరా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో, అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ ఉత్సవాల సందర్భంగా కనకదుర్గ అమ్మవారికి పలువురు ప్రముఖులు, భక్తులు విశేష పూజలు నిర్వహించి నూతన పట్టు వస్త్రాలు సమర్పించారు. ?ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ నరాటి ప్రసాద్ దంపతులు అమ్మవారికి భక్తిప్రపత్తులతో నూతన పట్టు వస్త్రాలను సమర్పించి ప్రత్యేక పూజలు ఆచరించారు. అలాగే ప్రముఖ జర్నలిస్ట్ పువ్వాళ్ళ శ్రీనివాస్ దంపతులు కనకదుర్గా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వీరితో పాటు కోడుమూరి రమేష్, నాగేశ్వరరావు దంపతులు కూడా అమ్మవారికి నూతన పట్టు వస్త్రాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలలో పాల్వంచ ధనలక్ష్మి జ్యూయలరీ మార్ట్ అధినేత లంకా రాము తదితరులు పాల్గొన్నారు. ?ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయంలో ప్రతిరోజూ ప్రత్యేక పూజలు, హోమాలు శాస్త్రోక్తంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. భక్తులందరూ విశేష సంఖ్యలో విచ్చేసి పూజా కార్యక్రమాలలో పాల్గొని, స్వామి-అమ్మవార్ల తీర్థప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సురేష్ శర్మ , కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ముదిరాజ్ సంఘ భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలి

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్‌కు ముదిరాజ్ సంఘం నాయకుల వినతి

**కరీంనగర్/ఇల్లందకుంట/, అక్టోబర్ 14 మన దునియా,**

కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు, కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ కుమార్‌ను ఇల్లందకుంట మండలం చిన్న కోమటిపల్లి గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి గుత్తికొండ రాంబాబు ఆధ్వర్యంలో కేంద్ర మంత్రిని కలిసి గ్రామంలోని ముదిరాజ్ కుల సంఘ భవన నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. గ్రామంలో ముదిరాజ్ కుల సంఘానికి ప్రత్యేక భవనం ఏర్పాటు చేయడం ద్వారా సంఘ సమావేశాలు నిర్వహించుకోవడంతో పాటు, సామాజిక కార్యక్రమాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగపడుతుందని వివరించారు. సంఘ సభ్యులు, గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండేలా భవన నిర్మాణం చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని కోరారు. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి, సామాజిక కార్యక్రమాల నిర్వహణకు భవనం ఎంతో అవసరమని నాయకులు పేర్కొన్నారు. సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తే గ్రామంలో సంఘ కార్యకలాపాలను మరింత సమర్థవంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న కోమటిపల్లి గ్రామ సర్పంచ్ ముదేడ్ల కుమారస్వామి, నెల్లి శేషు, చిట్ల తిరుపతి, చిట్ల కృష్ణస్వామి, మూదేడ్ల వంశీ, చిట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 15, 2026

# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

**రాయికల్ మండలంలో పలువురు లబ్ధిదారుల గృహప్రవేశాలకు హాజరైన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.**

రాయికల్ మండలం కట్కాపూర్ గ్రామానికి చెందిన మంచాల లక్ష్మీ--ధర్మారాజు, కార్కూరి జల వెంకటేష్ దంపతుల ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమాలకు, రాయికల్ మండలం అలియా నాయక్ తండాకు చెందిన లావుడియా సుగుణ--రాజు, అనిత--భాషా దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై చీర కానుకగా అందజేసి శుభాకాంక్షలు తెలిపారు జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు.కట్కాపూర్ ఆలూరు గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కల సాకారం అవుతోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంటోందని తెలిపారు.గత 20 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాల్లోని పేద, మధ్యతరగతి ప్రజలు సొంతింటి కోసం ఎదురుచూస్తున్నారని, వారి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశపెట్టారని అన్నారు.జగిత్యాల నియోజకవర్గానికి మొదటి విడతలో 3,300 ఇందిరమ్మ ఇళ్లు, రెండో విడతలో మరో 2,000 ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.మొదటి విడతలో సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తూ అన్ని వర్గాలకు ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. ఇందులో ఎస్సీ ఎస్టీ వర్గాలకు 1,189 ఇళ్లు, బీసీలకు 1,674 ఇళ్లు, అగ్రవర్ణ పేదలకు 78 ఇళ్లు, మైనార్టీలకు 219 ఇళ్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు సమాన అవకాశాలు కల్పిస్తూ సామాజిక న్యాయాన్ని అమలు చేస్తోందని ఎమ్మెల్యే అన్నారు. జగిత్యాల నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.గ్రామాల్లో అర్హులైన నిరుపేదలను గుర్తించి వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు అధికారులు కృషి చేయాలని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ గారు సూచించారు.ఈ కార్యక్రమంలో రాయికల్ మండల,గ్రామాల ప్రజా ప్రతినిధులు,నాయకులు, అధికారులు



తదితరులు పాల్గొన్నారు.

## దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ రూ.23,113 విరాళం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 14:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామంలో తొలిసారిగా నిర్వహిస్తున్న శ్రీ దుర్గామాత శరన్నవరాత్రి ఉత్సవాలకు ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు తమ వంతు సహాయంగా రూ. 23,113 ఆర్థిక విరాళాన్ని అందజేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించాలనే సంకల్పంతో అసోసియేషన్ సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మొత్తాన్ని సమకూర్చారు. దుర్గామాత శరన్నవరాత్రి పూజా మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన సహకారం అందించాలనే ఉద్దేశంతో ఈ విరాళాన్ని ఉత్సవాల నిర్వాహకులకు అందజేశారు. గ్రామంలో తొలిసారిగా జరుగుతున్న ఉత్సవాలకు గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ సభ్యులు విదేశాల్లో ఉంటున్నప్పటికీ స్వగ్రామంపై మమకారంతో ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం అందించడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ గ్రామ అభివృద్ధి, ప్రజాసేవ కార్యక్రమాల్లో అసోసియేషన్ సభ్యులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ధర్మారం గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, కట్కూరి లచ్చన్న, రాజు, రమేష్, రాజారావు, రాజలింగు కృష్ణ, సుదర్శన్, హరికృష్ణ, భగవాన్ దాసుతో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## అజ్మీరా నారాయణ మృతి పట్ల భూక్యా జాన్సన్ నాయక్ సంతాపం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 14:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రూప్ నాయక్ తండాకు చెందిన అజ్మీరా నారాయణ మృతి పట్ల ఖానాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ భూక్యా జాన్సన్ నాయక్ తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. నారాయణ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. నారాయణ మృతి ఆ కుటుంబానికి తీరని లోటని పేర్కొన్నారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు ఈ దుఃఖాన్ని తట్టుకునే శక్తిని భగవంతుడు ప్రసాదించాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో జన్నారం మండల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## పీసీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ

**జన్నారం - పొనకల్ గాంధీనగర్‌లో ఘనంగా కార్యక్రమం**

**ఖానాపూర్ ఆర్సి మన దునియా; అక్టోబర్ 14:**

జన్నారం: బతుకమ్మ పండుగను మహిళలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలనే ఉద్దేశంతో పీసీఆర్ (పూర్ణచంద్రరావు) ఫౌండేషన్ ఆధ్వర్యంలో జన్నారం మండలం పొనకల్ పరిధిలోని గాంధీనగర్‌లో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ చేతుల మీదుగా 200 మంది మహిళలకు చీరలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ముడుగు ప్రవీణ్ మాట్లాడుతూ పండుగలు ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాన్ని నింపుతాయని, మహిళలు బతుకమ్మ పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశంతో చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. సమాజంలోని పేద, నిరుపేద కుటుంబాలకు అండగా నిలవడంతో పాటు, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు తన వంతు సహాయం అందించడమే ఫౌండేషన్ లక్ష్యమని పేర్కొన్నారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు చీరలు పంపిణీ చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. పండుగ వేళ తమకు చీరలు అందజేసిన పీసీఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్‌కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీసీఆర్ ఫౌండేషన్ సభ్యులు నోముల రాజ్ కుమార్, కానగంటి దేవయ్య, యాదగిరి కృష్ణారావు, సకినాల భూమేష్, దుర్గం తిరుపతి, మహిళలు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.





## కొత్తగట్టు క్రషర్ల అనుమతులు రద్దు చేయాలని లోకాయుక్తలో ఫిర్యాదు

**మన దునియా హనుమకొండ:**

హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు గ్రామంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అధికారులు అందరితో కుమ్మక్కై కొత్తగట్టు గ్రామంలో క్రషర్లు నిర్వహించడం మనందరికీ తెలిసిన విషయమే ఈ క్రషర్లను రద్దు చేయాలని గత కొంతకాలంగా హనుమకొండ జిల్లా కలెక్టర్ మైన్స్ అండ్ జియాలజీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ డైరెక్టర్ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు స్థానిక డివిజన్ రెవెన్యూ అధికారి ఆత్మకూరు తాసిల్దార్ అధికారులకు కొత్తగట్టు గ్రామ ప్రజలు అనేకసార్లు ఫిర్యాదు చేసిన అధికారులు క్రషర్ యజమానులపై కషర్లపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా యజమానులకు కొమ్ముకాస్తున్న విషయం తెలిసిందే సహజ సంపాదనంతా పెట్టుబడిదారులు విధ్వంసం చేస్తుంటే క్రషర్లు నడిపించడం వల్ల స్థానిక రైతులలో బావులు ఎండి రైతుల అరిగోస పడుతున్నారు బావులేండి పాయె ఇండ్లు పగుళ్లు పట్టి కాలుష్య నియంత్రణ లేకపోవడం తో కొత్త గట్టు గ్రామ ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు ,ఊరికి దగ్గరనే క్రషర్ల ఉండడం వల్ల గ్రామ ప్రజలందరూ అనారోగ్య సమస్యల గురైన అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని యజమానులు క్రషర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా బోరు బ్లాస్టింగ్ చేసి విధ్వంసం సృష్టిస్తుంటే అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని పర్యావరణ ప్రేమికుడు సామాజిక నాయకుడు ఓయూ నేత ఆజాద్ స్థానిక నాయకులు సావడి అప్పారావు లోకయుక్త ముందు వాపోయారు ఇప్పటికైనా క్రషర్ యజమానులు సృష్టించే విధ్వంసం నుండి గ్రామాన్ని గ్రామ ప్రజలను కాపాడుతారో లేదో వేచి చూడాల్సిందే అని వారు పేర్కొన్నారు భవిష్యత్తులో ఇంకా గ్రామానికి గ్రామ ప్రజలకు నష్టం జరగకుండా నా యొక్క పోరాటం చేస్తామని పత్రిక విలేకరులకు వారు ప్రకటన ద్వారా తెలియజేశారు






## ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు

### వాహనదారులు నిబంధనలు పాటించాలి: ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు

**మన దునియా,గద్వాల:అక్టోబర్ 14**




గద్వాల:-గద్వాల పట్టణంలో ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు సూచించారు. దుర్గామాత ఉత్సవాలు, దసరా పండుగ సందర్భంగా పట్టణంలోని దుకాణాలు, వ్యాపార సముదాయాల వద్ద రద్దీ పెరిగే అవకాశం ఉన్నందున వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కోరారు.ముఖ్యంగా దుకాణాలు, వ్యాపార సముదాయాల ముందు రహదారులపై వాహనాలను ఇష్టానుసారంగా నిలిపివేయకుండా, ట్రాఫిక్‌కు అంతరాయం కలగని విధంగా నిర్ణీత ప్రదేశాల్లోనే పార్కింగ్ చేయాలని సూచించారు. దుకాణాల యజమానులు, వ్యాపార సముదాయాల నిర్వాహకులు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగించేలా వ్యవహరించినా, ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించినా ఎంతటి వారిపైనైనా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ ఎస్సై బాల చంద్రుడు హెచ్చరించారు. పండుగల సమయంలో పట్టణంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మన దునియా
RNI Number
TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం



# మురిమడుగులో దళితుల ఇళ్ల ఆవరణలో గుంతలు తవ్వడంపై సీపీఎం ఆగ్రహం

## అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలను అరికట్టాలి - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్

ఖానాపూర్ ఆర్సి మన దునియా ;అక్టోబర్ 14:

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం మురిమడుగు గ్రామంలో దళితులు నిర్మించుకున్న ఇళ్లలోకి చొరబడి, జేసీబీలతో గుంతలు తవ్విన అటవీ శాఖ అధికారుల చర్యలను సీపీఎం పార్టీ తీవ్రంగా ఖండించింది. పేదలు సాగు చేసుకుంటున్న భూములను ధ్వంసం చేయడంతో పాటు, నివాస గృహాల ఆవరణల్లో గుంతలు తవ్వి ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం దారుణమని నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.కవ్వాల్ టైగర్ జోన్ బాధితుల వ్యతిరేక పోరాట వేదిక ఆధ్వర్యంలో సీపీఎం నాయకులు మురిమడుగు గ్రామాన్ని సందర్శించి, అటవీ శాఖ అధికారుల చర్యల వల్ల నష్టపోయిన దళిత కుటుంబాలను పరామర్శించారు. గ్రామంలో దళితులు ఇళ్లు నిర్మించుకుని, భవనాలు కట్టుకుని, ప్రభుత్వ సహకారంతో సీసీ రోడ్లు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారని తెలిపారు. అలాంటి నివాస ప్రాంతాల్లోకి వందలాది మంది అటవీ శాఖ సిబ్బంది వచ్చి, జేసీబీలతో ఇంటి ఆవరణల్లో గుంతలు తవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు.

### అటవీ శాఖ ఆగడాలకు అడ్డుకట్ట వేయాలి

పేదలు సాగు చేసుకుంటున్న భూములను ధ్వంసం చేసి, వ్యవసాయానికి పనికిరాకుండా చేయడంతో పాటు, నివాస ప్రాంతాల్లోకి చొరబడి ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం ప్రజా వ్యతిరేక చర్య అని నాయకులు పేర్కొన్నారు. అటవీ శాఖ అధికారులు ప్రభుత్వానికి, ప్రజాస్వామ్య వ్యవస్థకు అతీతంగా వ్యవహరిస్తున్నట్లు పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు.ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలపై అసెంబ్లీలో గళం వినిపించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు తొలగడం లేదని అన్నారు. ఇటీవల పెంబి మండలంలో మేకలు మేపుకుంటున్న గిరిజనులపై అటవీ శాఖ అధికారులు దాడి చేసి కొట్టినట్లు వచ్చిన ఆరోపణలను కూడా సీపీఎం తీవ్రంగా ఖండిస్తోందని తెలిపారు.



### ప్రజాస్వామికవాదులు ఖండించాలి

పేదలు, దళితులు, గిరిజనుల హక్కులను కాపాడేందుకు ప్రజాస్వామికవాదులు, ప్రజా సంఘాలు ముందుకు రావాలని సీపీఎం నాయకులు పిలుపునిచ్చారు. అటవీ శాఖ అధికారుల దౌర్జన్యాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే అరికట్టాలని, ప్రజల నివాసాలు, వ్యవసాయ భూములకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నిర్మల్ జిల్లా కార్యదర్శి గౌతమ్ కృష్ణ, మంచిర్యాల జిల్లా కార్యదర్శి బోడెంకి చందు, మంచిర్యాల జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కనికరం అశోక్, నిర్మల్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, ఆదిలాబాద్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ బొజ్జ ఆశన్న, జన్నారం మండల కార్యదర్శి కె. లింగన్న, వ్యవసాయ కార్మిక సంఘం నిర్మల్ జిల్లా అధ్యక్షుడు డాకూర్ తిరుపతి, సీపీఎం పెంబి మండల కార్యదర్శి ఆత్రం బాపూరావు, డేనియల్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో మున్సిపల్ పోరు.. సీట్ల పంపకంలో జనసేన వాటాపై ఆసక్తికర చర్చ!

మన దునియా,ఆంధ్రప్రదేశ్: అక్టోబర్ 14

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ సీట్ల పంపకంలో జనసేన పార్టీ వాటాపై ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ మొదలైంది. కార్పొరేషన్లు, మున్సిపాలిటీల్లో తమ వాటా ఇదేనంటూ జనసేన ప్రతిపాదనల జాబితా విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. ఈ ప్రతిపాదిత సీట్ల జాబితాను జనసేన పార్టీ శ్రేణులు మాత్రమే కాకుండా.. ఆ పార్టీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు సైతం తమ అధికారిక సోషల్ మీడియా హ్యాండిల్స్‌లోనూ పోస్ట్ చేయడం విశేషం. మంత్రి నాదెండ్ల మనోహర్, మంత్రి కందుల దుర్గేష్ సహా పలువురు ప్రముఖ జనసేన నేతలు తమ సోషల్ మీడియా ఖాతాల్లో దీనికి సంబంధించిన వివరాలను పంచుకోవడం ఇప్పుడు కూటమి వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిందివైరల్ అవుతున్న ప్రచారం ప్రకారం.. రాష్ట్రంలోని మొత్తం 17 మున్సిపల్ కార్పొరేషన్లలో 6 మేయర్ స్థానాలను జనసేన కోరుతోంది అందే దాదాపు 35 శాతం వాటా తమకు ఇవ్వాలని జనసేన పేర్కొంది. అలాగే 90 మున్సిపాలిటీల్లో 38 చైర్మన్ స్థానాలను తమకు కేటాయించాలని ప్రతిపాదిస్తోంది అంటే ఇందులో దాదాపు 42 శాతం వాటాను కోరుతోంది. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థల్లో తమకు దక్కాల్సిన ప్రతిపాదిత వాటాను జనసేన శ్రేణులు ప్రముఖంగా ప్రచారం చేస్తున్నాయి. ఓ వైపు కూటమి భాగస్వాముల మధ్య సీట్ల పంపకాలపై అంతర్గతంగా చర్చలు కొనసాగుతున్న క్రమంలో ఇలా జనసేన నేతలు ఈ ప్రతిపాదిత జాబితాను బహిరంగంగా ప్రచారం చేస్తుండటం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మరీ దీనిపై కూటమి భాగస్వామ్యంలోని బీజేపీ, టీడీపీ నేతలు ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాల్సి ఉంది.




# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిత్వంపై బీజేపీలో ఉత్కంఠ

## రామచంద్రరావు తర్వాత అవకాశం ఎవరికి?

## నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేరుపై పార్టీలో చర్చ!

మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 14

హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ అభ్యర్థిత్వంపై పార్టీ వర్గాల్లో ఆసక్తికరమైన చర్చ జరుగుతోంది. రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు పోటీ చేసే అంశంతో పాటు పలువురు ఆశావహుల పేర్లు పరిశీలనలో ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది.ఇటీవల ముగ్గురు సభ్యులతో కూడిన పార్టీ కమిటీ నియోజకవర్గ పరిధిలోని ఎంపీలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, జిల్లా అధ్యక్షులు, మాజీ అధ్యక్షులు, జిల్లా ఇన్‌చార్జుల అభిప్రాయాలను సేకరించినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రామచంద్రరావు పోటీ చేయని పక్షంలో నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి పేరును పరిశీలించే అవకాశం ఉందనే అభిప్రాయాలు పార్టీ వర్గాల్లో వ్యక్తమవుతున్నట్లు తెలుస్తోంది. నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి ఇప్పటికే రెండుసార్లు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసిన అనుభవం కలిగి ఉన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగ సంఘాలు, ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలతో ఉన్న పరిచయాలు, హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో ఆయనకు ఉన్న గుర్తింపు వంటి అంశాలు అభ్యర్థిత్వ చర్చలో ప్రస్తావనకు వస్తున్నాయి. ఏబీవీపీ, ఆర్ఎస్ఎస్, బీజేపీ భావజాలంతో సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఆయనకు పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఉన్న అనుబంధం కూడా కలిసొచ్చే అంశంగా పార్టీ వర్గాలు భావిస్తున్నట్లు సమాచారం. యువత, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గ్రాడ్యుయేట్ల సమస్యలపై పనిచేసిన అనుభవం కూడా ఆయనకు బలంగా మారవచ్చనే చర్చ జరుగుతోంది. ఇదిలా ఉండగా ఈ ఎమ్మెల్సీ స్థానానికి ఎస్. మల్లారెడ్డి, ఎన్వీ సుభాష్, డోకూర్ పవన్, సారంగుల, అమర్‌నాథ్, గౌతమ్‌రావు, వీరేందర్ గౌడ్



తదితరుల పేర్లు కూడా ఆశావహులుగా వినిపిస్తున్నాయి. అయితే అభ్యర్థిత్వంపై పార్టీ నుంచి ఇప్పటివరకు అధికారిక ప్రకటన వెలువడలేదు.రామచంద్రరావు పోటీ చేస్తారా, లేక మరెవరికి అవకాశం దక్కుతుందా అనే అంశంపై పార్టీ శ్రేణుల్లో ఉత్కంఠ కొనసాగుతోంది. ఆశావహుల రాజకీయ అనుభవం, పార్టీతో అనుబంధం, నియోజకవర్గ పరిధిలో ఉన్న పరిచయాలు, గ్రాడ్యుయేట్లు--ఉద్యోగులు--ఉపాధ్యాయుల్లో ఉన్న గుర్తింపు వంటి అంశాలను నాయకత్వం పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తుది నిర్ణయం బీజేపీ అధిష్ఠానం తీసుకోవాల్సి ఉండటంతో హైదరాబాద్--రంగారెడ్డి--మహబూబ్‌నగర్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి ఎవరనే అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది..

# ఇండియా కాకుండా రూపాయి చెల్లే ఇతర దేశాలు ఏవో తెలుసా?

మన దునియా,న్యూఢిల్లీ:అక్టోబర్ 14

ఇండియా కాకుండా రూపాయి చెల్లే ఇతర దేశాలు ఏవో తెలుసా?భారత రూపాయి కేవలం దేశంలోనే కాకుండా.. నేపాల్, భూటాన్ వంటి పొరుగు దేశాల్లోనూ నేరుగా చెల్లుతుంది. నేపాల్‌లో అనధికారికంగా, భూటాన్‌లో చట్టబద్ధంగా రూపాయిని ఉపయోగిస్తున్నారు. ఆర్బీఐ అంతర్జాతీయ వ్యాపార లావాదేవీలను రూపాయిల్లోనే సెటిల్ చేసే వెసులుబాటు కల్పించడంతో రష్యా, యూఏఈ, శ్రీలంక, మారిషస్ వంటి దేశాలు కూడా రూపాయిని స్వీకరిస్తున్నాయి. పాకిస్తాన్, ఇండోనేషియా, శ్రీలంక, మారిషస్, నేపాల్, సీషెల్స్ వంటి దేశాల్లో 'రూపాయి' పేరుతోనే వారి కరెన్సీలు నడుస్తున్నాయి. యూపీఐ విస్తరణ, ఆర్బీఐ నిర్ణయాలతో భవిష్యత్తులో మరిన్ని దేశాలు రూపాయిని అంగీకరించే అవకాశం ఉంది.



# రహదారులు నిర్మించారు.. రక్షణలు మరిచారు!

## ఆదమరిస్తే అంతే సంగతులు..

## ప్రమాదకరంగా మారిన కల్వర్టు

## రోడ్డు గుత్తేదారి నిర్లక్ష్యానికి ప్రయాణికుల ప్రాణాలు బలి కావాల్సిందేనా?

పెద్దపల్లి/ ఓదెల అక్టోబర్ 14

మన దునియా,

ఓదెల: రహదారులు నిర్మించారు.. కానీ ప్రయాణికుల ప్రాణాలకు రక్షణ కల్పించడం మరిచారు. రోడ్డు నిర్మాణం పూర్తయితే సరిపోతుందా? వాహనదారుల భద్రత పట్టదా? అన్న ప్రశ్నలు ఇప్పుడు ఓదెల మండలంలో వ్యక్తమవుతున్నాయి. పోత్కపల్లి నుంచి గుంపుల వైపు వెళ్లే ప్రధాన రహదారిపై చానకొండ--ఇందుర్తి గ్రామాల మధ్య ఉన్న కల్వర్టు ప్రమాదకరంగా మారడంతో వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

### రక్షణ గోడలు ఏవీ?

ప్రధాన రహదారిపై కల్వర్టు నిర్మాణం ఉన్నప్పటికీ, దాని వద్ద వాహనదారులకు రక్షణ కల్పించే ఏర్పాట్లు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. రాత్రివేళల్లో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉందని వాహనదారులు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు, కొత్తగా ఈ మార్గంలో ప్రయాణించేవారికి ఈ కల్వర్టు ప్రమాదకరంగా మారే పరిస్థితి కనిపిస్తోంది.

### ప్రమాదం జరిగితేనే స్పందిస్తారా?

ప్రజల రాకపోకలకు కీలకమైన ప్రధాన రహదారిపై ఇలాంటి ప్రమాదకర పరిస్థితులు నెలకొనడం అధికారుల పర్యవేక్షణ తీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. రహదారుల నిర్మాణానికి నిధులు ఖర్చు చేస్తున్న అధికారులు, అదే రహదారిపై ప్రయాణించే ప్రజల భద్రతను ఎందుకు పట్టించుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. ప్రమాదం జరిగిన తర్వాత హడావుడి చేయడం కంటే ముందుగానే అప్రమత్తమై రక్షణ చర్యలు చేపట్టడం మేలని సూచిస్తున్నారు.

### ఇప్పటికైనా కళ్లు తెరవాలి!

చానకొండ--ఇందుర్తి మధ్య ఉన్న ప్రమాదకర కల్వర్టు వద్ద వెంటనే రక్షణ గోడలు ఏర్పాటు చేయడంతో పాటు హెచ్చరిక బోర్డులు, రాత్రివేళల్లో కనిపించేలా రేడియం సూచికలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రజల ప్రాణాలకు ముప్పు పొంచి ఉన్నా అధికారులు నిద్రావస్థలోనే ఉంటారా? ప్రమాదం జరిగి ప్రాణాలు పోయిన తర్వాత స్పందిస్తారా? లేక ముందే మేల్కొని రక్షణ చర్యలు చేపడతారా? అని ప్రయాణికులు వాహనదారులు స్థానికులు ప్రశ్నిస్తున్నారు వెంటనే స్పందించి రక్షణ చర్యలు చేపట్టి ప్రమాదాలు జరగకుండా నివారణ చేయాలని కోరుతున్నారు

# ఫ్లైఓవర్‌పై ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

## స్వయంగా రంగంలోకి దిగి వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించిన జిల్లా ఎస్పీ

మన దునియా,గద్వాల, అక్టోబరు 14:

జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు స్వయంగా రంగంలోకి దిగి జిల్లా కేంద్రంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జిపై వాహన తనిఖీలు నిర్వహించారు. బ్రిడ్జిపై ప్రయాణిస్తున్న వాహనాలను ఆపి వాటికి సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు వాహనాల లోపల కూడా తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా వాహనదారుల వివరాలు, వాహనాలకు సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలిస్తూ పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలను పర్యవేక్షించారు. జిల్లా కేంద్రంలో భద్రతా చర్యల్లో భాగంగా ఎస్పీ స్వయంగా తనిఖీల్లో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది. వాహనాల తనిఖీల ద్వారా అనుమానాస్పద కార్యకలాపాలను గుర్తించడంతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు.ఈ తనిఖీల్లో గద్వాల సీఐ టంగుటూరి శ్రీనివాస్ తో పాటు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



మన దునియా
Our News Our World
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 15, 2026

# నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో జంతు సంరక్షకులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**మన దునియా,హైదరాబాద్:అక్టోబర్ 14**

హైదరాబాద్‌లోని నెహ్రూ జూలాజికల్ పార్క్‌లో దక్షిణ భారతదేశంలోని జూలాజికల్ పార్కులకు చెందిన జంతు సంరక్షకుల కోసం మూడు రోజుల శిక్షణ కార్యక్రమం బుధవారం ప్రారంభమైంది. తెలంగాణ ఫారెస్ట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్, ఐఎఫ్ఎస్ అధికారి శ్రీమతి సునీత ఎం. భగవత్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్, భోపాల్ డైరెక్టర్ డాక్టర్ కె. రవిచంద్రన్, ఐఎఫ్ఎస్, నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ శ్రీమతి జె. వసంత, రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ ఎం. నవీన్ కుమార్, కేంద్ర జూ అథారిటీ, న్యూఢిల్లీకి చెందిన న్యాయ అధికారి శ్రీమతి రితికా ప్రసాద్ పాల్గొన్నారు. తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన సుమారు 35 మంది జంతు సంరక్షకులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**జంతు సంరక్షకుల పాత్ర ఎంతో కీలకం: సునీత ఎం. భగవత్**

ఈ సందర్భంగా ముఖ్య అతిథి శ్రీమతి సునీత ఎం. భగవత్ మాట్లాడుతూ, జంతుప్రదర్శనశాలలో జంతు సంరక్షకులే ప్రధాన పాత్ర పోషిస్తారని పేర్కొన్నారు. జంతువుల ఆహారపు అలవాట్లు, నడక, ప్రవర్తనలో వచ్చే చిన్నపాటి మార్పులను తొలుత గుర్తించేది సంరక్షకులేనని, వారి పరిశీలన జంతువుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయడంలో కీలకమని తెలిపారు.కేంద్ర జూ అథారిటీ మార్గదర్శకాలు, ప్రామాణిక నిర్వహణ విధానాలు (ఎస్ఓపీ), జంతువుల నుంచి మనుషులకు వ్యాపించే జూనోటిక్ వ్యాధులు, వ్యక్తిగత పరిశుభ్రత వంటి అంశాలపై ఈ శిక్షణ దృష్టి సారిస్తుందని వివరించారు. వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన సంరక్షకులు తమ అనుభవాలను పరస్పరం పంచుకోవాలని, కొత్త విషయాలను నేర్చుకొని తమ తమ జూలలో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న కేంద్ర జూ అథారిటీకి, నిర్వహణలో భాగస్వాములైన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్, భోపాల్ సంస్థకు, నెహ్రూ జూలాజికల్ పార్క్‌కు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

**జంతు సంరక్షణలో నైపుణ్యాల పెంపునకు శిక్షణ: డాక్టర్ కె. రవిచంద్రన్**

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెస్ట్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె. రవిచంద్రన్ మాట్లాడుతూ, జంతుప్రదర్శనశాలల్లో జంతు సంరక్షకుల బాధ్యతలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. జంతువుల సంరక్షణ, వాటి ఆరోగ్యం, ఆహారం, నివాస ప్రాంతాల పరిశుభ్రత వంటి అనేక అంశాలను వారు నిరంతరం పర్యవేక్షిస్తారని తెలిపారు. జంతువుల ఆహార పట్టిక నిర్వహణ, ఎన్‌క్లోజర్‌లలో సహజ వాతావరణానికి అనుకూలమైన మార్పులు, రక్షించబడిన జంతువుల సంరక్షణ, క్వారంటైన్ విధానాలు తదితర అంశాల్లో సంరక్షకుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించినట్లు వివరించారు.

**జంతువుల ఆరోగ్యం, సంక్షేమమే ప్రధాన లక్ష్యం: జె. వసంత**

నెహ్రూ జూలాజికల్ పార్క్ క్యూరేటర్ శ్రీమతి జె. వసంత మాట్లాడుతూ, ప్రతి జంతుప్రదర్శనశాలకు జంతు సంరక్షకులే వెన్నెముక వంటివారని పేర్కొన్నారు. జంతువులపై రోజువారీ పరిశీలన, శ్రద్ధతో కూడిన సంరక్షణ, అంకితభావం వాటి ఆరోగ్యం, ప్రవర్తన, సంక్షేమంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయని తెలిపారు. జంతువుల ప్రవర్తన, జూనోటిక్ వ్యాధులు, జంతువులను రక్షించేందుకు ఉపయోగించే పరికరాల ప్రదర్శన, కొత్తగా తీసుకువచ్చిన జంతువుల క్వారంటైన్, పశువైద్య సంరక్షణ, ఎన్‌క్లోజర్ నిర్వహణ, భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై ఈ శిక్షణ ద్వారా ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పెంపొందించనున్నట్లు వెల్లడించారు.

**పలు అంశాలపై నిపుణుల అవగాహన**



**కార్యక్రమాలు**

శిక్షణలో భాగంగా ఉదయం జరిగిన కార్యక్రమంలో కేంద్ర జూ అథారిటీ న్యాయ అధికారి శ్రీమతి రితికా ప్రసాద్ జూ నిర్వహణకు సంబంధించిన మార్గదర్శకాలు, ప్రామాణిక విధానాలపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నెహ్రూ జూలాజికల్ పార్క్ అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి బందీ సంరక్షణలో ఉన్న జంతువుల ఐదు ప్రాథమిక స్వేచ్ఛల గురించి వివరించారు. రిటైర్డ్ డిప్యూటీ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ నవీన్ కుమార్ అడవి జంతువుల సహజ ప్రవర్తన, బందీ వాతావరణంలో వాటి ప్రవర్తనలో వచ్చే మార్పులపై అవగాహన కల్పించారు. మధ్యాహ్న భోజనం అనంతరం బీబీనగర్ ఎయిమ్స్‌కు చెందిన డాక్టర్ లక్ష్మి, ఆమె బృందం జూనోటిక్ వ్యాధులు, వాటి నివారణ చర్యలు, జంతు సంరక్షకులు పాటించాల్సిన వ్యక్తిగత పరిశుభ్రతపై వివరించారు. అనంతరం పాల్గొన్నవారిని క్షేత్రస్థాయికి తీసుకెళ్లి వివిధ రకాల బోన్లు, ఎన్‌క్లోజర్‌లు, బయట నుంచి రక్షించి తీసుకువచ్చిన జంతువులను స్వీకరించే విధానం, క్వారంటైన్ ప్రక్రియ, వాటి సంరక్షణకు సంబంధించిన అంశాలను ప్రత్యక్షంగా వివరించారు.

**కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు**

ఈ కార్యక్రమంలో నెహ్రూ జూలాజికల్ పార్క్ డిప్యూటీ క్యూరేటర్ శ్రీ జె. మురళీధర్, అసిస్టెంట్ డైరెక్టర్ (వెటర్నరీ) డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, అసిస్టెంట్ క్యూరేటర్-1 శ్రీమతి నాజియా తబస్సుమ్, అసిస్టెంట్ క్యూరేటర్-3 శ్రీ లక్ష్మణ్, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మోహన్ రెడ్డి, డిప్యూటీ రేంజ్ ఆఫీసర్లు శ్రీ కరుణాకర్, శ్రీమతి హేమ, పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ శ్రీ హెచ్.ఎం. హనీఫుల్లా, జూ ఎడ్యుకేషన్ ఆఫీసర్ శ్రీ చి. ఎం. దీపక్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**మన దునియా,వరంగల్:అక్టోబర్ 14**

వరంగల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మహిళా ఉద్యోగులు బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో బతుకమ్మలను అందంగా ఏర్పాటు చేసి, మహిళా ఉద్యోగులు సంప్రదాయబద్ధంగా బతుకమ్మ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌తో పాటు జిల్లా మహిళా ఉద్యోగులు బతుకమ్మ ఆడుతూ పండుగ ఉత్సాహాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్‌ఓ) ప్రేమలత, పలువురు ప్రభుత్వ అధికారిణులు, జిల్లా మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను ఉద్యోగులంతా కలిసి ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.



# అవార్డుల ఆసుపత్రి నుంచి... ఆరోపణల ఆసుపత్రిగా...!

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి :**

కామారెడ్డి జిల్లా ప్రైవేటు వైద్యులు, అంబులెన్సుల ప్రభావంలో ప్రభుత్వ ఆసుపత్రి...?పేద రోగుల గోడు పట్టించుకునేదెవరు... విధుల నిర్లక్ష్యంపై వరుస ఆరోపణలు...పేదల వైద్య సేవల కోసం నిర్మించిన మాతా శిశు ఆసుపత్రిలో ఏం జరుగుతోంది...? ఉన్నతాధికారుల సమీక్షలు ఎక్కడ? బాధ్యులపై చర్యలు ఎప్పుడు?ఘటన జరిగితే విధులు మానేస్తామంటూ హెచ్చరికలా...బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రి తీరుపై ఉన్నతాధికారులు స్పందించరా...?తావులేకుండా నిరంతర పర్యవేక్షణ ఉండాలి. విధుల్లో ఎవరు నిర్లక్ష్యం వహించినా, రోగులకు అన్యాయం జరిగినా బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలి.

**అవార్డుల ప్రతిష్ఠ నిలబెట్టేదెవరు?**

ఒకప్పుడు అవార్డులతో గుర్తింపు పొందిన ఆసుపత్రిలో ఇప్పుడు తరచూ వివాదాలు, నిర్లక్ష్య ఆరోపణలు ఎందుకు తెరపైకి వస్తున్నాయన్నది చర్చనీయాంశంగా మారింది. ఆసుపత్రి పనితీరును పర్యవేక్షించాల్సిన అధికారులు ఏం చేస్తున్నారు? వైద్య సేవల నాణ్యతను సమీక్షిస్తున్నారా? రోగుల ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటున్నారా? అన్న ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.



**ఉన్నతాధికారులు స్పందించాలి...**

బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలపై వస్తున్న ఆరోపణలన్నింటిపైనా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలి. వైద్యులు, సిబ్బంది విధుల హాజరు, రోగులకు అందుతున్న సేవలు, ప్రైవేటు ఆసుపత్రులకు రిఫరల్ ప్రక్రియ, అంబులెన్సుల వ్యవహారాలను పరిశీలించాలి. తప్పులు నిర్ధారణ అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. పేద రోగులకు నాణ్యమైన వైద్యం అందేలా పర్యవేక్షణను పటిష్ఠం చేయాలి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి

**మన దునియా, అక్టోబర్ 14,మంచిర్యాల జిల్లా**

మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రమును సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్ ఈరోజు జాతీయ టీకాల కార్యక్రమంలో భాగంగా ఉపకేంద్రం పరిధిలోని గర్భవతులకు పిల్లలకు అందిస్తున్న వ్యాక్సిన్ ల గురించి సమీక్ష చేయడం జరిగినది ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఆరోగ్య కార్యకర్త ఈ క్రింది నియమాలను తప్పనిసరిగా పాటించాలి ప్రతి వ్యాక్సినేషన్ సెషన్కు ముందు ఆశా కార్యకర్తల దగ్గర నుండి డ్యూ లిస్టును దగ్గర ఉంచుకొని వారందరికీ ముందస్తుగా తెలియజేయాలి. అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ వివరములను ఇచ్చే పద్ధతులు మళ్లీ ఎప్పుడు ఇవ్వాలి అని విషయాలను తెలియజేయాలి కోల్డ్ చైన్స్ సిస్టంను పాటించాలి వ్యాక్సిన్ ఇచ్చేటప్పుడు పిల్లలకు తల్లులకు సరైన రీతిలో కూర్చోబెట్టి వాక్సినేషన్ ఇవ్వాలి అదే విధంగా వ్యాక్సిన్ తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలను తెలియజేయాలి. రోజువారీగా యూవిన్ పోర్టల్లో నమోదు చేయాలి అదేవిధంగా అంగన్వాడి ఆశ కార్యకర్తల సమన్వయంతో 100% టీకాలు పూర్తి చేయాలని ఆదేశించినారు వ్యాక్సిన్ కేంద్రానికి వచ్చే పిల్లలు తల్లులను సమన్వయంతో వచ్చిన వారందరికీ టీకాలు వేసే విధంగా చర్యలు చేపట్టాలి వారితో అందుబాటులో ఉన్న వ్యాక్సిన్లను తెలియజేసి ఇవ్వాలి. ఎలాంటి సమస్యలున్న వైద్యాధికారికి గాని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ గాని తెలియజేయాలి. ఈవి నియమాలను అన్ని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాలు ప్రాథమిక కేంద్రాలలో పాటించాలని ఆదేశించినారు అదేవిధంగా జిల్లాలో అన్నియు వ్యాక్సిన్లు అందుబాటులో ఉన్నవి వ్యాక్సినేషన్ తో పాటు జ్వరాలు అసంక్రమణ వ్యాధులు మాతా శిశు సంరక్షణ పైన అవగాహన కలిగించాలి. స్థానిక ఉపకేంద్రము ఆరోగ్య కార్యకర్త స్వచ్ఛభారత్ లో పాల్గొని ఉపకేంద్రమును శుభ్రతగా ఉంచాలని అదేవిధంగా వాక్సినేషన్ ల గురించి తెలుసుకోవాలని ప్రజలతో సమన్వయంగా ఉండాలని ఎలాంటి కంప్లైంట్స్ లేకుండా డ్యూటీలు చేయాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త ప్రమీల ఆశా కార్యకర్త శంకరమ్మ జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్, మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సుప్రవైజర్లు విజయ బృందా పాల్గొన్నారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం,
అక్టోబర్ 15, 2026

# కామారెడ్డి మున్సిపల్ లో చక్రం తిప్పుతున్న ప్రజాప్రతినిది భర్త పెత్తనం

**రూ.6 లక్షల అభివృద్ధి పనులకు చైర్మన్ జాప్యంపై కౌన్సిలర్ల అసంతృప్తి**

**సమావేశం జరిగి 50 రోజులైనా సీ ఆర్ ఫైల్‌కు జాప్యమెందుకో**

**వార్డుల అభివృద్ధికి రాజకీయ గ్రహణం!**

**షబ్బీర్ అలీ ఆదేశించినా ముందుకు సాగని టేబుల్ ఎజెండా పనులు**

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి:**

కామారెడ్డి మున్సిపాలిటీలో చైర్మన్ భర్త పెత్తనం సాగుతుందనే విమర్శలు వస్తున్నాయి. అధికారిక, అనదికారిక పనుల్లో చైర్మన్ భర్త ఇప్ప శ్రీనివాస్ అన్నింటా తానై వ్యవహరిస్తూ లావాదేవీలు నిర్వహిస్తూన్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కామారెడ్డి మున్సిపల్ లో అభివృద్ధి మూడు అడుగులు ముందుకు ఆరు అడుగుల వెనక్కి అన్న చందంగా మారిందనే ఆరోపణలు ఉన్నాయి. కామారెడ్డి మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశాల్లో చైర్మన్ తమ ఇష్టారాజ్యాంగ కొనసాగుతు లావాదేవీలు చేస్తున్న ఆరోపణలు ఉన్నాయి. తమకు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా పనులు కేటాయిస్తున్నారంటూ ప్రతిపక్ష బిఆర్ఎస్, బీజేపీ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణిని పలుమార్లు నిలదీశారు. అధికార పక్ష వైఖరిపై, కమిషనర్ పర్వతాలు తీవ్ర పట్ల మున్సిపల్ కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశాలు తీవ్ర ఉద్రిక్తతలకు, వాగ్వాదాలకు దారితీస్తున్నాయి. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనుల్లో అవినీతి, కమీషన్ల దందా సాగుతోందని స్థానిక విపక్ష నాయకులు, సొంత పార్టీ కౌన్సిలర్లు సైతం ఆరోపిస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో అనధికారిక నిర్మాణాలు, అనుమతుల జారీలో జరుగుతున్న అక్రమాలపై ఏసీబీ (రాజదీ) అధికారులు సైతం తనిఖీలు నిర్వహించి పలు రికార్డులను సైతం ఇటీవలే పరిశీలించారు. నిర్ణీత గడువు ముగిసినా కొన్ని అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోకపోవడాన్ని అధికారులు గుర్తించారు. పాలకవర్గ నిర్ణయాలు, పనుల కేటాయింపులపై కౌన్సిలర్ల మధ్య తీవ్ర వివాదాలు, రసాభాసలు చోటుచేసుకుంటున్నాయి. చైర్మన్ భర్త ఇప్ప శ్రీనివాస్ వ్యవహారం తీవ్ర విమర్శలకు దారి తీస్తుంది. అన్ని నిర్ణయాల్లో చైర్మన్ భర్త జోక్యం పెరిగిపోయిందని విమర్శలు చేస్తున్నారు. కామారెడ్డి మున్సిపల్‌లో రాజకీయ ఆధిపత్య పోరు వార్డుల అభివృద్ధికి అడ్డంకిగా మారుతోందా అనే ప్రశ్న తలెత్తుతుంది. కామారెడ్డి పట్టణ ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలోనూ రాజకీయాలు జోక్యం చేసుకుంటునన్నారనే ఆరోపణలు ఉన్నాయి. బతుకమ్మ, దేవి నవరాత్రులు, దసరా పండగల నేపథ్యంలో ప్రత్యేక సమావేశం పెట్టాల్సి ఉండగా మున్సిపల్ చైర్మన్ మాత్రం తమకేమి పట్టనట్లు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ సమావేశంలో టేబుల్ ఎజెండాలో చేర్చిన వార్డు అభివృద్ధి పనులకు సంబంధించిన రూ.6 లక్షల నిధుల వ్యవహారం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. సమావేశం జరిగి సుమారు 50 రోజులు కావస్తున్నా, సంబంధిత పనులకు మున్సిపల్ చైర్మన్ ఇప్ప ఉమారాణి సంతకం అలస్యంలో ఆంతర్యం ఏమిటనే చర్చ జరుగుతున్నట్లు సమాచారం.

**అధికారులు వెళ్లినా.. సంతకం రాకున్నా!**

టేబుల్ ఎజెండాలో చేర్చిన అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్లేందుకు కమిషనర్‌తో పాటు సంబంధిత అధికారులు పలుమార్లు చైర్మన్ ఇప్ప ఉమారాణి సంతకం కోసం వెళ్లినప్పటికీ, వారికి నిరాశే ఎదురైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఫైళ్లపై సంతకాలు చేయకుండా వెనక్కి పంపుతున్నారనే ప్రచారం మున్సిపల్ వర్గాల్లో చర్చకు దారితీస్తోంది. ప్రజాప్రయోజనాలకు సంబంధించిన పనుల విషయంలో ఇంత జాప్యం ఎందుకనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. గత ఆగస్టు 29న జరిగిన మున్సిపల్ సర్వ సభ్య సమావేశంలో టేబుల్ ఎజెండా కింద 6లక్షల పనులకు కౌన్సిల్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన రెండు నెలలు కావస్తున్నా మున్సిపల్ చైర్మన్ సంతకం చేయడం ఆలస్యంపై విమర్శలు వస్తున్నాయి.






**షబ్బీర్ అలీ ఆదేశించినా ఫలితం శూన్యమా?**

రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ సైతం టేబుల్ ఎజెండా పనులకు సంతకాలు చేయాలని ఆదేశించినట్లు సమాచారం. పలు మార్లు స్వయంగా, ఫోన్ ద్వారా ఆదేశించినప్పటికీ ఇప్పటి వరకు సంతకం జరగకపోవడంపై రాజకీయ వర్గాల్లో, కౌన్సిల్ లో చర్చ జరుగుతోంది. ఈ జాప్యానికి కారణాలేమిటి? అభివృద్ధి పనుల ఫైల్‌పై సంతకం నిలిచిపోవడం వెనుక ఏమైనా రాజకీయ కారణాలున్నాయా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. అయితే ఈ వ్యవహారంపై మున్సిపల్ చైర్మన్ వివరణ వెలువడితేనే జాప్యానికి అసలు కారణాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

**ప్రజా సమస్యల కంటే రాజకీయాలే ముఖ్యమా?**

కామారెడ్డి మున్సిపల్‌లో తరచూ తలెత్తుతున్న వివాదాలు, రాజకీయ ఆధిపత్య పోరు కారణంగా 49 వార్డుల్లో అభివృద్ధి పనులు మందగిస్తున్నాయని ఆరోపణలు వస్తున్నాయి. డ్రైనేజీల నిర్మాణం, అంతర్గత రహదారుల అభివృద్ధి, తాగునీటి సరఫరా వంటి అత్యవసర సమస్యల పరిష్కారంపై తగినంత దృష్టి సారించడం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ఎదురుచూస్తుంటే, పాలకవర్గంలోని విభేదాలు అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నాయనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. పలు వార్డుల్లో తాగు నీటి ఎద్దడి వల్ల మోటార్లు కాలిపోయిన రిపేర్ చేయడంలో ఇంజనీరింగ్ సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**సంతకం ఎప్పుడు? పనులు ఎప్పటికి?**

రూ.6 లక్షల అభివృద్ధి పనులకు సంబంధించిన ఫైల్ ఎప్పుడు కదులుతుంది? మున్సిపల్ చైర్మన్ సంతకం ఎప్పుడు లభిస్తుంది? వార్డుల్లో పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులకు ఎప్పుడు మోక్షం లభిస్తుంది? అన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు. రూ.6 లక్షల పనులకు సంతకం కాగానే ఇంజనీరింగ్ విభాగం పనులకు టెండర్ పిలిచి వెంటనే చేపట్టాలనే డిమాండ్ వినిపిస్తుంది. మున్సిపల్ చైర్మన్ భర్త అన్ని విభాగాల్లో పెత్తనం చెలాయిస్తూ ఆర్థిక లావాదేవీలకు పాల్పడుతున్నారనే విమర్శలు ఉన్నాయి. బతుకమ్మ, దేవి నవరాత్రులు, దసరా పండగల నేపథ్యంలో ప్రత్యేక సమావేశం పెట్టాల్సి ఉండగా చైర్మన్ మాత్రం తమకేమి పట్టనట్లు ఉన్నారనే ఆరోపణలు ఉన్నాయి.

# భక్తిశ్రద్ధలతో ఘనంగా కుంకుమ పూజ

**మన దునియా, అక్టోబర్ 14,మంచిర్యాల జిల్లా**

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మందమర్రి పట్టణం రెండవ జూన్ లో ప్రతిష్టించిన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ కనకదుర్గ మండలి ఆధ్వర్యంలో బుధవారం భక్తిశ్రద్ధలతో కుంకుమ పూజలను ఘనంగా నిర్వహించారు. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో భాగంగా అమ్మవారికి కుంకుమార్చన చేసి, లోకకల్యాణం, కుటుంబాల సుఖసంతోషాలు, ప్రజల శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు.పూజా కార్యక్రమంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, స్థానిక మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.






# పవన్ సమక్షంలో జనసేనలోకి వంగవీటి రాధాకృష్ణ

**విజయవాడ మేయర్ బరిలో నిలిచే అవకాశం!**

**మన దునియా,అమరావతి:అక్టోబర్ 14**

రాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. మాజీ ఎమ్మెల్యే వంగవీటి రాధాకృష్ణ బుధవారం జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆయనతో పాటు తిరుపతికి చెందిన యువనేత ప్రణీత్ ప్రమోద్ కూడా పార్టీలో చేరారు. మంగళగిరి సమీపంలోని జనసేన కేంద్ర కార్యాలయంలో ఉపముఖ్యమంత్రి, పార్టీ అధినేత పవన్ కల్యాణ్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

**మేయర్ పీఠంపై కన్ను!**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో ఈ చేరికలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. విజయవాడ నగర పాలక సంస్థ (వీఎంసీ) మేయర్ స్థానం అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీకి ఖరారైంది. కూటమి పొత్తుల సర్దుబాటులో భాగంగా ఈ స్థానాన్ని జనసేనకు కేటాయించే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో జనసేన తరఫున వంగవీటి రాధాకృష్ణను విజయవాడ మేయర్ అభ్యర్థిగా బరిలోకి దించే అవకాశాలున్నట్లు పార్టీ వర్గాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. అలాగే తిరుపతి మేయర్ రేసులో ప్రణీత్ ప్రమోద్ ఉన్నట్లు సమాచారం. 2004లో కాంగ్రెస్ తరఫున ఎమ్మెల్యేగా గెలుపొందిన వంగవీటి రాధాకృష్ణ, 2019 సార్వత్రిక ఎన్నికలకు ముందు తెదేపాలో చేరారు. అప్పటి నుంచి ఆ పార్టీలోనే కొనసాగుతున్న ఆయన.. తాజాగా జనసేన గూటికి చేరారు. మరోవైపు స్థానిక సంస్థల సీట్ల సర్దుబాటుపై సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జనసేన నేతలు నాదెండ్ల మనోహర్, లింగమనేని రమేశ్ తదితరులు భేటీ అయి విస్తృతంగా చర్చించారు.



# రెండేళ్ల విరామం తర్వాత బాల ఆంజనేయ టెంపుల్ వద్ద పెద్ద బతుకమ్మ సంబరాలు

**మహిళలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలి.. 10వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్**

**కరీంనగర్/జమ్మికుంట:/అక్టోబర్ 14మన దునియా ప్రతినిధి :**

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు సమీపంలో ఉన్న బాల ఆంజనేయ టెంపుల్ వద్ద ఈ నెల 18న పెద్ద బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా 10వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్ మాట్లాడుతూ.. గత రెండేళ్లుగా ఈ ప్రాంతంలో బతుకమ్మ వేడుకలు నిర్వహించలేదని, ఈ ఏడాది మళ్లీ పెద్ద బతుకమ్మ వేడుకలను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మ సంబరాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు. బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని పేర్కొన్నారు. పూలను పూజిస్తూ, ఆటపాటలతో ఐకమత్యంగా జరుపుకునే ఈ పండుగ మన ప్రాంతీయ ప్రత్యేకతను చాటిచెబుతుందన్నారు. ఈ వేడుకల ద్వారా మహిళల మధ్య స్నేహభావం, ఐక్యత మరింత బలపడతాయని తెలిపారు. కావున జమ్మికుంట పట్టణ ప్రజలు, ముఖ్యంగా 10వ వార్డు పరిధిలోని మహిళలు, ఆడపడుచులు, యువతులు ఈ నెల 18న బాల ఆంజనేయ టెంపుల్ వద్ద నిర్వహించే పెద్ద బతుకమ్మ వేడుకలకు పెద్ద సంఖ్యలో హాజరై పండుగను విజయవంతం చేయాలని కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్ విజ్ఞప్తి చేశారు.



మన దునియా
RNI Number TELTEL/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం
గురువారం, అక్టోబర్ 15, 2026

# శ్రీ భగవతి యూత్ ఆధ్వర్యంలో మహా చండీ హోమం, అన్నదాన కార్యక్రమం

**జ్యోతినగర్, ఎన్టీపీసీ అక్టోబర్ 14మన దునియా ప్రతినిధి :**

శ్రీ భగవతి యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఎన్టిపిసి దుర్గామాత మండపం వద్ద నిర్వహించిన మహా చండీ హోమం, మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ కార్యక్రమాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి హోమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణలో భక్తులు పాల్గొన్నారు.సేవా భావంతో నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఇందులో భాగంగా నిరుపేదల ఇళ్లకు స్వయంగా వెళ్లి సుమారు 300 ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఆకలితో ఉన్నవారికి అన్నదానం చేయాలనే సంకల్పంతో చేపట్టిన ఈ సేవా కార్యక్రమం పలువురి ప్రశంసలు అందుకుంది. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన దాతలు, భక్తులు, యువత, సేవా కార్యకర్తలకు శ్రీ భగవతి యూత్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



# నేడు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణ స్వీకారం

**సూర్యాపేట/నేరేడుచర్ల, అక్టోబర్ 14: మన దునియా ప్రతినిధి :**

నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారం, బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నేడు నిర్వహించనున్నారు. తెలంగాణ ప్రభుత్వ వ్యవసాయ, సహకార శాఖ ఉత్తర్వులు (జీఓ ఆర్టీ నం. 687, తేదీ 08-10-2026), వ్యవసాయ మార్కెటింగ్ సంచాలకుల ఉత్తర్వుల మేరకు నియమితులైన నూతన పాలకవర్గం ఈ కార్యక్రమంలో బాధ్యతలు స్వీకరించనుంది. ఈ కార్యక్రమం నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో జరగనుంది. ఈ కార్యక్రమానికి ప్రజాప్రతినిధులు, రైతులు, వ్యాపారులు, సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్కెట్ కమిటీ కార్యదర్శి, సిబ్బంది ఆహ్వానించారు.

# నిజామాబాద్ కలెక్టరేట్‌లో బతుకమ్మ సంబరాలు.. ఆడిపాడిన మహిళా ఉద్యోగులు

## నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం బతుకమ్మ పాటలతో









**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

బతుకమ్మ సెలెబ్రేషన్స్ నగరంలోని కలెక్టరేట్? ప్రాంగణం బతుకమ్మ పాటలతో మారుమోగిపోయింది. టీఎన్జీవోస్? జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళా ఉద్యోగులు తీరొక్కపువ్వులతో బతుకమ్మలను సంబరాలు.బతుకమ్మ ముఖ్య అతిథిగా కలెక్టర్? ఇలా త్రిపాఠి..

**బతుకమ్మసందడిగా కలెక్టరేట్?.. ముఖ్య అతిథిగా కలెక్టర్? ఇలా త్రిపాఠి..**

కలెక్టర్? ఇలా త్రిపాఠి ముఖ్య? అతిథిగా హాజరై సంబురాల్లో పాలుపంచుకున్నారు. మొదట గౌరిపూజచేసి సంబరాలను ప్రారంభించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు, యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. దాండియా, కోలాటాలతో బతుకమ్మ సంబురానికి వన్నె చేకూర్చారు.

**సందడిగా కలెక్టరేట్?..**

ఈ సందర్భంగా కలెక్టరేట్?లో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు. ఉత్తమ అలంకరణతో కూడిన బతుకమ్మలను ఎంపిక చేసి, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ భుజంగరావు, టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్?కుమార్?, కార్యదర్శి శేఖర్?, రెవెన్యూ ఉద్యోగుల సంఘం ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ సీఐ ట్రాన్స్ఫర్స్ 14 మంది సీఐల బదిలీలు

## ఉత్తర్వులు జారీ చేసిన మల్టీ జోన్-1 ఐజీ

## బోడకుంట్ల రఘుపతికి నిజామాబాద్ కమిషనరేట్ సీఎస్‌బీలో పోస్టింగ్ ఇచ్చారు.

**హైదరాబాద్ మన దునియా డెస్క్:**




తెలంగాణ సీఐ ట్రాన్స్ఫర్స్ తెలంగాణ పోలీసు శాఖలో ఇన్‌స్పెక్టర్ల బదిలీలు, పోస్టింగ్‌లకు సంబంధించి మల్టీ జోన్-1 పోలీస్ ఎస్టాబ్లిష్‌మెంట్ బోర్డు కీలక ఉత్తర్వులు జారీ చేసింది. పరిపాలనా కారణాలతో మొత్తం 14 మంది సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను (సీఐలు) వివిధ జిల్లాలు, పోలీస్ కమిషనరేట్లకు బదిలీ చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు మల్టీ జోన్-1 ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ సంపత్ చంద్రశేఖర్ రెడ్డి తాజాగా ఉత్తర్వులు జారీ చేశారు.ఉత్తర్వుల ప్రకారం, కొందరికి ఖాళీగా ఉన్న స్థానాల్లో పోస్టింగ్‌లు కల్పించగా, మరికొందరిని ఇతర అధికారుల స్థానాల్లో నియమించారు. ఇద్దరు ఇన్‌స్పెక్టర్లను మల్టీ జోన్-1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.తెలంగాణ సీఐ ట్రాన్స్ఫర్స్ సీఐల బదిలీల వివరాలుమహమ్మద్ సాజిదుల్లాను ఆదిలాబాద్ జిల్లా డీటీసీ (డీటీసీ )లో ఖాళీగా ఉన్న పోస్టులో నియమించారు.పైండ్ల మల్లయ్యకు ఆసిఫాబాద్ జిల్లా డీసీఆర్‌బీ (డీసీర్బ్ )లో పోస్టింగ్ ఇచ్చారు.ప్రస్తుతం సిద్దిపేట కమిషనరేట్ పీసీఆర్ (పీసీర్ )లో పనిచేస్తున్న పంజాల మల్లేశ్ గౌడ్‌ను నిర్మల్ జిల్లా డీసీఆర్‌బీకి బదిలీ చేశారు. ఆయన స్థానంలో జిలెల్లమూడి మోహన్‌బాబును సిద్దిపేట కమిషనరేట్ పీసీఆర్‌లో నియమించారు.సుంకర శ్రీలతకు నిర్మల్ జిల్లా డీసీఆర్‌బీలో పోస్టింగ్ కల్పించారు.ముప్పారపు కరుణాకర్‌ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని వీఆర్ )కు బదిలీ చేశారు.సిద్దిపేట కమిషనరేట్ సీఎస్‌బీ )లో పనిచేస్తున్న బూర శ్రీధర్‌ను రామగుండం కమిషనరేట్ పీసీఆర్‌కు పంపించారు. ఆయన స్థానంలో ఎస్‌కే లతీఫ్‌ను సిద్దిపేట కమిషనరేట్ సీఎస్‌బీలో నియమించారు.రామగుండం కమిషనరేట్ సీఎస్‌బీలో పనిచేస్తున్న ఎంబాడి భీమేశ్‌ను జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం సర్కిల్‌కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న ఈపూరి నాగార్జునరావును మల్టీ జోన్-1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.ఖమ్మం కమిషనరేట్ సీసీఆర్‌బీ (జజ=దీ)లో పనిచేస్తున్న పంజర్ల సర్వయ్యను ఖమ్మం కమిషనరేట్‌లోని సత్తుపల్లి రూరల్ సర్కిల్‌కు బదిలీ చేశారు. అక్కడ పనిచేస్తున్న లక్ష్మీ ముత్తు లింగయ్యను మల్టీ జోన్-1 కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. బోడకుంట్ల రఘుపతికి నిజామాబాద్ కమిషనరేట్ సీఎస్‌బీలో పోస్టింగ్ ఇచ్చారు.రామగుండం కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని-1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న సయ్యద్ అఫ్జలుద్దీన్‌ను సిద్దిపేట కమిషనరేట్ పరిధిలోని గజ్వేల్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో రెండో ఇన్‌స్పెక్టర్‌గా నియమించారు. అదనంగా ఆయనకు సిద్దిపేట కమిషనరేట్ సీఎస్‌బీ బాధ్యతలకు అటాచ్ చేశారు.రిలీవింగ్, రిపోర్టింగ్ వివరాలు పంపాలని ఆదేశంబదిలీ అయిన ఇన్‌స్పెక్టర్లను విధుల నుంచి రిలీవ్ చేసిన తేదీ, కొత్త పోస్టింగ్‌లో రిపోర్ట్ చేసిన తేదీ వివరాలను సంబంధిత యూనిట్ అధికారులు మల్టీ జోన్-1 కార్యాలయానికి తెలియజేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# నిఘా వైఫల్యాన్ని పోలీసు శాఖ ప్రతిష్టకు మచ్చగా చర్చ ప్రజల్లో బలంగా వినిపిస్తోంది

**నేరాల నియంత్రణకు ఆప రేషన్ కవచ్ పేరుతో**

**ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలను**

**నిఘా వ్యవస్థపై అనుమానాలు**

**కిందిస్థాయి సిబ్బందిలో మొదలైన భయం**

**ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:**

జిల్లాలో 'ఆపరేషన్ కవచ్' ఫలితాలు పోలీసు శాఖకు ఎనలేని పేరు తీసుకువచ్చాయి. క్లిష్టమైన కేసుల ఛేదన, ముందస్తు చర్యలతో ప్రమాదాలు, చోరీలు జరగకుండా ఆపరేషన్ కవచ్ కట్టడి చేసిందని చెప్పడంలో అతిశయోక్తి లేదు. అయితే అదే 'ఆపరేషన్ కవచ్'పై ప్రస్తుతం ప్రజల నుంచి ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఏటీఎం చోరీతో పాటు ఇటీవల జరిగిన ఘటనలు పోలీసు శాఖ ప్రతిష్టకు మచ్చగా మారుతున్నాయన్న చర్చ ప్రజల్లో బలంగా వినిపిస్తోంది.

**-కామారెడ్డి**

జిల్లా లో పోలీసులు రాత్రిపూట పెట్రో లింగ్ చేస్తున్నారా అనే అనుమానం ప్రజల్లో బలంగా వ్యక్తం అవుతోంది. నేరాల నియంత్రణకు ఆప రేషన్ కవచ్ పేరుతో ప్రత్యేక పెట్రోలింగ్ బృందాలను ఏర్పాటు చేసినట్లు ఉన్నతాధికారులు ప్రకటించిన ప్పటికీ, వరుసగా జరుగుతున్న చోరీలు, హత్యలు ఆ ప్రకటనలకు విరుద్ధంగా కనిపిస్తున్నాయి. దీని ఫలితమే పలువురు సిబ్బందిపై ఎస్పీ కఠిన చర్యలు తీసుకోవడాని కి కారణమయ్యాయని ప్రచారం సాగుతోంది.

**నిఘా వ్యవస్థపై అనుమానాలు**

జిల్లాలో పోలీసు నిఘా వ్యవస్థ విఫలమైందన్న అభిప్రా యం ప్రజల్లో వ్యక్తం అవుతోంది. రాత్రి 10 గంటల తర్వాత ప్రధాన రహదారుల్లో, కమర్షియల్ ఏరియాల్లో సైరన్ తో కూడిన పోలీసు వాహనాలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాలు ఉన్నా, పెట్రోలింగ్ లేకపోవడంతో దొంగలు రెచ్చిపో తున్నారని వాపోతున్నారు. ముఖ్యంగా సదాశివనగర్, గాంధారి, కామారెడ్డి పట్టణ పరిధిలో నిఘా కొరవడింద ని ప్రజలు బహిరంగంగానే విమర్శిస్తున్నారు.వరుస చోరీలతో..నిఘా వైఫల్యాన్నిగత వారం రోజుల్లో జిల్లాలో వరుసగా మూడు పెద్దనిద్రలో నిఘా వ్యవస్థ..?వరుస చోరీలతో పోలీసు శాఖకు మచ్చసంచలనం సృష్టించిన గాంధారిఏటీఎం చోరీ నిఘా వైఫల్యంపై ఎస్పీ సీరియస్.. సిబ్బందిపై చర్యలుకిందిస్థాయి సిబ్బందిలో మొదలైన భయంఘటనలు జరగడం పోలీసు శాఖకు మచ్చగా మారింది. కోటారి గల్లీలో ఒంటరిగా ఉంటున్న వృద్ధురాలిని ఇంట్లోపని చేసే పనిమనిషి దంపతులే హత్య చేసి బంగారం ఎత్తుకెళ్లడం, కల్కినగర్లో మహిళ కంట్లో కారం చల్లి చైన్ లాక్కోవడం. ఇప్పుడు గాంధారిలో ఏటీఎం చోరీ ఇలా వరుస ఘటనలు శాంతిభద్రతలపై ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.. సంచలనం.. గాంధారి ఏటీఎం చోరీఆదివారం అర్ధరాత్రి గాంధారి మండల కేంద్రంలోని ఎస్బీఐ ఏటీఎంలో జరిగిన చోరీ జిల్లా వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ప్రతిరోజూ రూ.కోట్లల్లో లావాదేవీలు జరిగే కమర్షియల్ ఏరియాలో ముగ్గురు దొంగలు నైటీల్లో స్కార్పియో వాహనంలో వచ్చి, నిమిషాల వ్యవధిలో ఏటీఎం మిషన్ ను ధ్వంసం చేసి ఏకంగా రూ.25 లక్షల వరకు ఎత్తుకెళ్లడం పోలీసులకు సవాల్ గా మారింది. సీసీ కెమెరాల్లో దొంగల ముఖాలు మాస్కులతో కనిపించడం, వారు వాడిన వాహనం నెంబర్ ప్లేట్ లేకుండా ఉండటం దర్యాప్తును మరింత క్లిష్టతరం చేస్తోంది.

**ఎస్పీ సీరియస్..**

ఈ వరుస ఘటనలపై జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తీవ్రంగా స్పందించారు. గాంధారి ఏటీఎం చోరీ ఘటనలో విధుల్లో నిర్లక్ష్యం వహించారని సదాశివ్ నగర్ సర్కిల్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న నలుగురు హోంగార్డులను సస్పెండ్ చేశారు. అంతేకాకుండా సదాశివ్ నగర్ పోలీస్ స్టేషన్ ఎఎస్ఐ జగదీష్, ఏఆర్సీ సంజీవరావులకు ఛార్జిమెమోలు జారీ చేశారు. నిఘా వైఫల్యాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని ఎస్పీ, హెచ్చరించినట్లు సమాచారం.

**ఎస్పీ తదుపరి చర్యలపై ఉత్కంఠ**

ఎస్పీ తీసుకున్న కఠిన చర్యలతో కిందిస్థాయి సిబ్బంది భయం మొదలైంది. ఇప్పటికే నలుగురిని సస్పెండ్ చేయ డంతో, తదుపరి ఎవరిపై వేటు పడుతుందోనని హోంగా ర్డులు, కానిస్టేబుళ్లలో ఆందోళన నెలకొంది. పెట్రోలింగ్ విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరి లొకేషన్, సీసీ కెమెరాల ఫుటేజీని ఎస్పీ కార్యాలయం నుంచే పరిశీలిస్తున్నారని తెలియడంతో చాలామంది అప్రమత్తమయ్యారు.

**పెట్రోలింగ్ జరిగేనా..?**

వరుస ఘటనలపై ప్రజల్లో భయం మొదలైంది. ఇల్లు తాళం వేసి బయటకు వెళితే భద్రత ఉంటుందా అనే భయం ప్రజలను వేధిస్తోంది. పట్టణం, కాలనీలు, శివారు ప్రాంతాల్లో పోలీస్ పెట్రోలింగ్ జరగడం లేదన ప్రచారం జరుగుతోంది. ఈ క్రమంలో పెట్రోలింగ్ నిర్విరామంగా జరిగేలా జిల్లా పోలీసు బాస్ చర్యలు తీసుకుంటారా..? సమస్యాత్మక ప్రాంతాల్లో పెట్రోలింగ్ ముమ్మరంగా కొనసాగిస్తారా అనేది వేచి చూడాలి

మన దునియా
RNI Number TELTEL/2023/85680
Our News Our World
మన అక్షరం - మన ప్రపంచం



# డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి: సీపీ సాయిచైతన్య

**నిజామాబాద్ జిల్లా మన దునియా ప్రతినిధి :**

డ్రగ్స్, సైబర్ నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సీపీ సాయిచైతన్య సూచించారు. వర్ని పోలీస్?స్టేషన్?లో చింతకుంట వృద్ధుల ఆశ్రమాన్ని సందర్శించిన అనంతరం బోధన్ డివిజన్? అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు.

**బోధన్ పోలీస్ క్రైమ్ రివ్యూ మత్తు పదార్థాలు రవాణా చేస్తే..**

ఈ సందర్భంగా సీపీ సాయిచైతన్య మాట్లాడుతూ.. డ్రగ్స్?, మత్తుపదార్థాలు రవాణా చేస్తున్న వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు, రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. బోధన్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం, చోరీలు, మహిళలపై నేరాలు, సైబర్ మోసాలపై ప్రత్యేకంగా చర్చించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

**బోధన్ పోలీస్ క్రైమ్ రివ్యూ నేరస్తుల కదలికలపై నిఘా ఉంచాలి..**

అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని.. రౌడీషీటర్లు, పాత నేరస్తులు, బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సీపీ సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి, అనుమానాస్పద వ్యక్తులు, వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పేకాట, గుట్కా, ఇసుక ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు.

**బోధన్ పోలీస్ క్రైమ్ రివ్యూ పోలీస్?స్టేషన్లలో స్నేహపూర్వక వాతావరణం..**

పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని, ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సీపీ సూచించారు. రిసెప్షన్, రికార్డుల నిర్వహణ, స్టేషన్ పరిశుభ్రత, సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి, నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. డయల్ 112 గురించి ప్రజల వద్దకు చేరే విధంగా అనుక్షణం కృషి చేయాలి. చింతకుంట ఆశ్రమంలో..వర్ని పోలీస్?స్టేషన్? పరిధిలోని చింతకుంట ఆశ్రమంలో వృద్ధులతో సీపీ ప్రత్యేకంగా మాట్లాడారు. 25మంది వృద్ధులు ఆశ్రమంలో ఆశ్రయం పొందుతుండగా.. వారి సాధకబాధకాలను తెలుసుకున్నారు. అలాగే వారికి స్వయంగా వడ్డించారు. కొత్త దుస్తులు అందజేశారు. వృద్ధులు కుటుంబాలకు, సమాజానికి విలువైన సంపద అని, వారి అనుభవాలు, జీవిత పాఠాలు భావితరాలకు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వయస్సు పైబడిన తల్లిదండ్రులు, వృద్ధుల పట్ల ప్రతి ఒక్కరూ గౌరవం, ప్రేమ, ఆప్యాయతతో వ్యవహరించాలని సూచించారు. కార్యక్రమంలో సీసీఆర్?బీ ఏసీపీ గురునాయుడు, బోధన్? ఏసీపీ శ్రీనివాస్?, సీసీఆర్బీ ఇన్?స్పెక్టర్? అంజయ్య, బోధన్? రూరల్? సీఐ విజయ్?బాబు, రుద్రూర్? సీఐ కృష్ణ, ఎస్?హెచ్?వో వెంకట్? నారాయణ, వర్ని ఎస్సై వంశీకృష్ణ, ఆశ్రమ నిర్వాహకులు చింతకుంట మోహన్? తదితరులు పాల్గొన్నారు.







# 13 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంక్ నిర్మాణం ప్రారంభం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి అక్టోబర్ 14 మన దునియా:**

వచ్చే వేసవి కాలం నాటికి నగరంలో పైప్ లైన్ల ద్వారా నిరాటంకంగా రక్షిత మంచి నీరు సరఫరా చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు రామగుండం నగర మేయర్ తెలిపారు . పదమూడు లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఉపరితల జలాశయ నిర్మాణానికి సంబందించి భూమి తవ్వకాల పనులను ప్రొక్లయిన్ యంత్రానికి కొబ్బరి కాయ కొట్టి బుధవారం ఏడవ డివిజన్ పవర్ హౌస్ కాలనీ లో ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎం ఎల్ ఎ రాజ్ ఠాకూర్ చొరవతో మంజూరైన అర్బన్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ డెవలప్మెంట్ ఫండ్ రూ 88 కోట్లతో నగరంలో వాటర్ సప్లయ్ ఇంప్రూవ్ మెంట్ పనులను చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ట్యాంకుల నిర్మాణంతో పాటు అన్ సర్వ్ డ్ ప్రాంతాలకు నీటి సరఫరా చేయడానికి కొత్త పైప్ లైన్ ల నిర్మాణానికి కూడా శ్రీకారం చూడుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత అవసరాలతో పాటు భవిష్యత్ అవసరాలను కూడా దృష్టిలో ఉంచుకొని ఈ పనులను చేపడుతున్నట్లు తెలిపారు . ఈ కార్యక్రమంలో నాయకులు వెగోళపు శ్రీనివాస్ గౌడ్ , వంగ శ్రీనివాస్ గౌడ్ , నగర పాలక సంస్థ ఇంచార్జ్ ఎ సి పి నవీన్ , ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్లతో పేదల సొంతింటి కల సాకారం

## 29వ వార్డులో నూతన గృహప్రవేశానికి హాజరైన వొడితల ప్రణవ్

**కరీంనగర్/హుజూరాబాద్/: మన దునియా:**

అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తూ, వారికి ఆర్థిక భరోసా కల్పించి సొంతింటి కలను సాకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితల ప్రణవ్ అన్నారు.హుజూరాబాద్ పట్టణంలోని 29వ వార్డులో ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయిన సందర్భంగా నిర్వహించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహ యజమానులకు శుభాకాంక్షలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటిని నిర్మించుకోవాలని కలలు కన్నామని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా తమ కల నెరవేరిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. తమకు ఇల్లు మంజూరు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి, ఇందుకోసం కృషి చేసిన వొడితల ప్రణవ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి భరోసా లభిస్తోందని పేర్కొన్నారు. రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు కూడా త్వరలో ఇళ్లు మంజూరు చేసే ప్రక్రియ ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజూరాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని మనోజ్ రావు, స్థానిక కౌన్సిలర్ మొగిలి, ఇతర కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# ఎవరిని అవరోధాలు సృష్టించిన

## డిచ్‌పల్లి సీఎంసీ అభివృద్ధికి రూ.200 కోట్ల ప్రణాళిక

## గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్యం, వైద్య విద్య అందించడమే లక్ష్యం:

## డాక్టర్ షణ్ముగం మహాలింగం










**నిజామాబాద్ జిల్లా మన దునియా:**

నిజామాబాద్ జిల్లా డిచ్‌పల్లిలోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్ (సీఎంసీ)ను ఆధునిక వైద్య సదుపాయాలతో అభివృద్ధి చేసి, గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే తమ లక్ష్యమని సీఎంసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ షణ్ముగం మహాలింగం తెలిపారు.బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ.. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా ట్రస్ట్ అసోసియేషన్ మెదక్ డయాసిస్ (సీసితండి ), ఇంటిగ్రేటెడ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య 2024 అక్టోబర్ 31న కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు సీఎంసీ పునరుద్ధరణ పనులు చేపట్టినట్లు పేర్కొన్నారు. భవనాల మరమ్మతులు, వైద్య పరికరాలు, ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం పెట్టుబడులు పెట్టినట్లు తెలిపారు. 500 పడకల ఆసుపత్రికి ఆమోదం లభించిందని, వైద్య, పారామెడికల్ కోర్సులను తిరిగి ప్రారంభించేందుకు సంబంధిత ప్రభుత్వ శాఖలు, వైద్య విద్య నియంత్రణ సంస్థల అనుమతుల కోసం ప్రయత్నిస్తున్నట్లు వివరించారు. 2030 నాటికి ఆధునిక వైద్య క్యాంపస్‌గా తీర్చిదిద్దేందుకు అదనంగా రూ.300 కోట్లతో ప్రణాళిక రూపొందించినట్లు వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.సంస్థ నిర్వహణ, సిబ్బంది నియామకాలు, ఆసుపత్రి అనుమతులకు సంబంధించి కొందరితో వివాదాలు తలెత్తాయని, ఈ వ్యవహారంపై ఇరువర్గాల ఫిర్యాదులతో డిచ్‌పల్లి పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయని పేర్కొన్నారు. సీఎంసీ అభివృద్ధికి ఆటంకాలు లేకుండా సంబంధిత అధికారులు, చర్చి పెద్దలు జోక్యం చేసుకోవాలని కోరారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATEHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST-506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATEHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST-506349. TELANGANA STATE, TITEL-code: RNI NUMBER; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com